నూట యాభై ఏళ్ళ క్రితం కాటన్‌దొర అనే ఒక బ్రిటిష్ రుషిపుంగవుడు ధవళేశ్వరం వద్ద ఆనకట్ట కట్టి ఉభయగోదావరి జిల్లాల్ని నందనవనాలుగా మార్చాడు.

చాలా మంచి జరిగింది.

అయితే మంచికి తమ్ముడు చెడు. వెలుగుకి తమ్ముడు నీడలాగు.

నిర్మాణ కార్యక్రమానికి ఎక్కడెక్కిడి నుంచో కార్మికులు తరలివచ్చారు. పుంఖాను పుంఖాలుగా గలగలా జలజలా తెరలు తెరలుగా వచ్చారు.

# నర వానరాలు

దుత్తా దుర్గాప్రసాద్




కార్యక్రమం పూర్తికాగానే నిరుద్యోగం పురులు విప్పింది. నాలుగయిదేళ్ళ పాటు హాయిగా బతికిన జనం అన్నానికి మొహం వాచి, అన్యాయాలకి దిగసాగారు. కాస్త అభిమానం వున్న వాళ్ళు చిన్న చిన్న వ్యాపారాలు, వర్క్‌షాపులు పెట్టుకొని బతకసాగారు. గవర్నమెంటు వర్క్‌షాపు నుంచి స్టీలు దొడ్డిదారినపోయి రూపుమార్చుకొని ముఖ ద్వారం గుండా తిరిగివచ్చేది.

తెల్లవాళ్ళు వున్నంత కాలం వాళ్ళ ఇంద్ర భవనాల్లో పనివాళ్ళుగా సెటిల్ అయిపోయారు చాలామంది.

టెన్నిస్ కోర్టులో పిక్కర్లూ - తోటల్లో కూలీలుగా రకరకాల వృత్తులు.

వాళ్ళు వీళ్ళు బాగా కలసిపోయిన చోట మరో రంగం వెలిసి మధ్యరకం అజమాయిషీ నిర్వాకం చేసింది.



స్వతంత్రం వచ్చాక - స్వతంత్రం పెరిగి పెరిగి విచ్చలవిడితనంగా విజృంభించింది. జనాన్ని జనం పీల్చుకు తినడం, దొంగతనాలు, దోపిడీలు - మూగ కులాల మీద కండబలం ఎగబడింది.

అవిద్య విద్యని జయించింది.

సరే, నర మానవులు ఇలా వుంటే వానర సైన్యం ఇంకో రకంగా తయారయింది.

బంగళాల చుట్టూ ఎకరాలకొద్దీ తోటలు. అందులో రాక్షసంగా ఎదిగిపోయిన మహావృక్షాలు. పగలంతా ఊరిమీదపడి కడుపు నింపుకొని సాయంత్రానికి ఈ దెయ్యపు చెట్లమీద చేరేవి కోతులు.

తెల్లదొరలు నివసించి వెళ్ళిపోయిన దెయ్యాల కొంపల్లో నల్లదొరలు బిక్కుబిక్కుమంటూ తలుపు వేసుకొని ఏదో ఒక గదిలో ఇరుక్కొని, తెల్లారిందాక కాలక్షేపం చేసేవాళ్ళు. అయితే తెల్లదొరల ఔదార్యం వీళ్ళకి అబ్బలేదు. జనాల మీదపడి మామూళ్ళు పీక్కు తింటూ బతికే వారు. అయితే అంతా అలాంటి వాళ్ళు కాదు. మొదట్లో వీళ్ళు కూడా బాగానే వుండే వారు. తరం తరానికి తేడా వచ్చేసింది.

సరే. ఇక కోతుల కథకి వద్దాం.

తెల్లకోతి లేక పండుకోతి - ఇదో రకం.

చాలా పౌరుషమైన జాతి. ఆ బంగళాల్లో ఉద్యోగాలు చేసి కాలగర్భంలో కలిసిపోయిన నల్లదొరలు కొందరు బంగళాల మీద మమకారం తీరక చెట్లమీద సెటిల్ అయిపోయారని, స్థల పురాణం. నిజం దేవుడెరుగు, నీరు పల్లమెరుగు.

రెండో వానర జాతి: మొదటి జాతికి మూడు రెట్లు బరువు వుంటుంది. మూతి నల్లగా వుంటుంది. పిరికి పందలు. యాభై గుంపు వున్నా ఉడత అలికిడి తగిల్తే చాలు పరార్.

ఎర్రకోతుల ఆటలు గమ్మత్తుగా వుంటాయి.

చెట్లమీంచి - కొమ్మనుంచి కొమ్మకి పందెం వేసుకొని ఎగురుతాయి. కొమ్మజారి కిందపడిందా - అవుట్ - దానికి గ్రూపు బహిష్కారం - ఓడిన ఎమ్మెల్యేలాగా.

సరే ఈ వానరాల్ని ఆధారం చేసుకొని ఆటలూ సర్కస్‌ఫీట్లూ చేయించి బతుకు నెట్టుకొనే వాళ్ళు కొందరు పుట్టుకొచ్చారు.

ఒక్కో కోతిని పట్టుకొని, దానికి ఎత్తులూ జిత్తులూ నేర్పాలంటే నెలా రెండు నెలలు పడుతుంది. ఈలోగా సర్కస్ మాస్టర్‌కి కడుపులో కాళ్ళే. అందుకని కోతికి నెమ్మదిగా దొంగతనాలు నేర్పుతాడు. అది జనంమీద పడి లాక్కొచ్చే పళ్ళు, పులిబొంగరాలూ జనార్ధనస్వామి ప్రసాదమూ లాగించి రోజులు గడిపేస్తాడు.

ఒక వేసవి మధ్యాహ్నం లాకుల దగ్గర బ్రిటిష్ వాళ్ళు కట్టిన చర్చికి దగ్గరలో ఏనుగుచెట్టు కింద సేదదీరి వున్నాడు. నరుడు, అంటే కోతిగారి గురుడు. బందీ వానరం దిక్కులు చూస్తూ వుంది. చెట్టు మీద నుంచి బందీ వానరం భర్త కిందికి చూసి భార్యను గుర్తుపట్టింది. తోటిగుంపుకి తన కన్నీటి గాథ వినిపించింది.

గుంపు కోపంతో మండిపడింది. ఒక్కసారిగా విజృంభించి గురుడి మీద పడింది. వానరాన్ని విడిపించింది. చుట్టూ జనాలు భయంతో కిక్కురుమనలేదు.

గురుడుగాడు పోతూపోతూ వానరం మీద కొట్లోంచి సోడా బాటిల్స్‌తో నెత్తిమీద బాది వెళ్ళిపోయాడు. తల బద్దలయి కొన ఊపిరితో కొట్టుకొంటోందది.

ఇదంతా చూసిన మరో నరమేధావి ఇంకో విద్యకి ప్రారంభం పలికాడు.

బుర్ర పగిలిన కోతిని లాక్కెళ్ళి రోడ్డుపక్కన వున్న రైల్వే ఫెన్స్‌కి కట్టి పడేశాడు. దాని వళ్ళంతా కుంకుమ చల్లాడు, పసుపు రాశాడు. నిమ్మకాయల దండ మెడలో వేశాడు. ఒక పెద్దపట్ట పక్కన కొట్లోంచి తెచ్చిపరిచాడు. కొట్ల వాళ్ళ దగ్గర తలా కాస్త చిల్లరదండి, పట్టమీద వెదజల్లాడు. అక్కడ కుర్రవెధవాయిల్ని మాయచేసి కమిషన్ ఇస్తానని రంగంలోకి దింపాడు.

వాళ్ళు ఒక్కసారిగా లంఘించారు.

రోడ్డు మీద పోయే జనాల్ని అటకాయించి దండుకోసాగారు. అమ్మా, అయ్యా ఆంజనేయస్వామికి సమాధి చేయాలయ్యా - పుణ్యం అయ్యా అంటూ చిల్లర లాగేయసాగారు.

సైకిళ్ళ మీద పోయే పళ్ళ వ్యాపారుల్ని ఆపి డజన్లకొద్దీ పళ్ళు - లారీల వాళ్ళ దగ్గర కొబ్బరికాయలు - బస్సు ప్యాసింజర్ల దగ్గర చిన్న చిన్న నోట్లు ఓహ్.. వందలు వందలు పోగయిపోయింది గంటలో.

అనాధ ప్రేతాలయ్య నోట్లన్నీ జేబుల్లో కుక్కుకొని తటుక్కున మాయమయ్యాడు. దగ్గర్లో సారాయి కొట్టుంది. పిల్ల వెధవాయిలకి చిల్లరే దక్కుడు.

సాయంకాలం నాలుగు దాటింది. సూర్యుడు దిగిపోతున్నాడు.

కోతులు దిగి చుట్టూ చేరాయి. కట్లు విప్పేశాయి. పూర్తిగా చచ్చిన కొండముచ్చును అన్నీ కలిసి

## నిత్య యవ్వనానికి చిట్కాలు

చాలామంది వయసు తక్కువగా కనబడేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. బోలెడు డబ్బు ఖర్చుపెట్టి మేకప్ చేసుకున్నా, కృత్రిమంగా ఉండి చూడగానే తెలిసిపోతుంది. దీనికి సైడ్ ఎఫెక్టులు కూడా తోడవుతాయి. అయితే, మన సౌందర్యాన్ని సహజంగా పెంచే పద్ధతులను అవలంబించడం వలన అందంతో బాటు ఆరోగ్యమూ ఇనుమడిస్తుంది.

- తీసుకునే ఆహారంలో పచ్చి కూరగాయలు, పండ్లు, మొలకెత్తిన గింజలు తప్పనిసరిగా ఉండాలి.
- ప్రతిరోజూ ఒకే సమయంలో, మంచి పోషక పదార్థాలు గల ఆహారం తీసుకోవాలి.
- మంచినీరు ఎక్కువగా తీసుకోవడం వలన శరీరంలోని మలినాలన్నీ తొలగి రక్తం శుద్ధి అవుతుంది. చర్మం కూడా మృదువుగా ఉంటుంది.
- మనిషికి తిండి, నీరు ఎంత అవసరమో, అలసిన శరీరానికి నిద్ర కూడా అంతే అవసరం. కంటినిండా నిద్ర పోవడం వలన తగిన విశ్రాంతి లభించి మెదడు, శరీరం చురుకుగా పనిచేస్తాయి.
- మానసిక ఒత్తిడి వల్ల వయసు ఎక్కువగా కనబడుతుంది. అందువల్ల ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండాలి.
- శరీరంతో బాటు మెదడుకు కూడా తగిన పని కల్పించాలి.

***వాటితోబాటు పాటించాల్సిన చర్మసంరక్షణ విధానాలు :***

- సాధారణ చర్మం గలవారు మీగడ, నిమ్మరసం, పసుపులతో తయారు చేసిన ఫేస్‌పాక్‌ను ముఖానికి పట్టించుకుని ఆరిన తరువాత గోరువెచ్చని నీటితో కడిగేసుకుంటే ముఖ సౌందర్యం ఇనుమడిస్తుంది.
- ముఖంపై పచ్చిపాలు చిలకరించుకుని కాసేపటి తర్వాత దూదితో తుడిచేసి ముఖం కడుక్కుంటే ఫ్రెష్‌గా ఉంటుంది.
- యాపిల్, అరటి, సపోటా, దోస ... ఏదయినా సరే ! అందుబాటులో ఉండే పండ్ల గుజ్జును ముఖానికి పట్టించి కొద్దిసేపటి తర్వాత కడుక్కుంటే ముడతలు పోయి కాంతు లీనుతుంది.
- ముఖానికి తగ్గ హెయిర్ స్టైయిల్‌ను ఎంచుకోవాలి. కనుబొమ్మలను కూడా అప్పుడప్పుడు ట్రిమ్ చేయించుకుంటూ ఉండాలి.

గోదారి వైపుకు లాక్కుపోసాగాయి. మధ్యలో ఆన కట్ట ఆఫీసు దగ్గర ఖాళీ ట్రాలీలు వుంటే ఒకదాన్ని లాక్కొచ్చి శవాన్ని దానిపైకి ఎక్కించాయి.

ఫర్లాంగు దూరంలో ఎండిన గోదారి ఎలిగిపోతోంది.

గోదారి తల్లి పిలుస్తోంది. రారా అని అరుస్తోంది.

ఈలోగా కొన్ని కోతులు ముందుగా వెళ్ళిపోయి గట్టుకి దూరంగా గుంట తవ్విపెట్టాయి. ఒడ్డున పెద్ద పెద్ద రివిట్‌మెంట్ రాళ్ళని దొర్లించుకొంటూ, అక్కడ చేర్చాయి.

ఈ సైనికచర్య అంతా రెండు పండు కోతుల ఆధ్వర్యంలో జరిగింది. నల్లకోతుల పని చెప్పింది చేయడమే.

శవాన్ని గుంటలోకి దింపి అన్నీ కాసేపు మౌనంగా నిలబడ్డాయి. తర్వాత చేతుల్తో, కాళ్ళతో, తోకల్తో ఇసక నింపేశాయి. సమాధి మీద బంతి పూలు చల్లాయి.

రివిట్‌మెంట్ రాళ్ళని దానిమీదకి దొర్లించాయి.

వరద వచ్చినప్పుడు సమాధి కొట్టుకుపోకూడదని కోతుల ఆశయం.

కానీ గోదావరి తల్లి రౌద్రానికి భవంతులే ఆగవు – ఇదెంతపాటి.

కర్మకాండ అంతా ముగిశాక అంతా ఒక నీటిపాయలో పడి దొర్లాయి. నానా అల్లరి చేశాయి. చీకటి పడిపోయినా వెన్నెల మిగిలిపోయింది.

నెమ్మదిగా ఏనుగు చెట్టు దగ్గరికి చేరాయి.

సమాధి గురుడు పూటుగా తాగి పాటలూ పద్యాలతో జనాల్ని నవ్విస్తున్నాడు.

కోతులు వాడ్ని గుర్తుపట్టాయి. ఆంజనేయస్వామి విజృంభించాడు. ఒక్కసారిగా దాడి చేశాయి. అజ్ఞాతపు ఆర్డర్ని అమలుపరిచాయి. గిచ్చాయి, కొరికాయి, రక్కాయి.

కోతులు వాడ్ని గుర్తుపట్టాయి. ఆంజనేయస్వామి విజృంభించాడు. ఒక్కసారిగా దాడి చేశాయి. అజ్ఞాతపు ఆర్డర్ని అమలుపరిచాయి. గిచ్చాయి, కొరికాయి, రక్కాయి.



రక్తధారల్లో మునిగిపోయాడు వాడు.

కోతులు శాకాహారులు. లేకపోతే ఆ రక్తం వృధా పోయేది కాదు.

అందాకా నవ్వులు కురిపించిన జనం కిక్కురుమనకుండా చెట్లచాటున నక్కారు.

చచ్చేవాడి పక్కకి కూడా రాలేదు.

చచ్చిపోతూ వున్న సమాధిరాయుడ్ని కోతులు లాక్కుపోయి అంతకు ముందు కోతిని కట్టిపడేసిన చందాల పట్టిమీద పడేశాయి. బండల్తో తలమీద బాదాయి. వాడు కిక్కురుమనలేదు. అయిపోయాడు, పూర్తిగా అయిపోయాడు.

వాడ్ని ఈడ్చుకెళ్ళేటప్పుడు జేబుల్లోంచి జారిపడిన నోట్లు, చిల్లర చిందరవందరగా రోడ్డుమీద నేలపైన పడింది.

చెల్లాచెదురైన ఆ డబ్బుల్ని ఎగబడి, తోసుకుంటూ తన్నుకొంటూ ఏరుకొంటున్నారు జనం.

వానరాలు అవాక్కయి చూస్తున్నాయి.

వింత వింతగా కిచకిచలాడుకొంటున్నాయి.

''డబ్బు మీరు సృష్టించిందిరా, భడవల్లారా, డబ్బుంటే అన్నీ వున్నాయనుకొంటారు మీరు''

''మేము చిల్లర పైసలకి కక్కుర్తి పడం. ఎవడైనా ఇచ్చినా ఇంకోడి చేతుల్లో పారేస్తాం''

''సృష్టి మా అమ్మ – అమ్మ ఇచ్చిన పండో ఫలమో మాకు చాలు – అదే మాకు పది వేలు''


బ్రిటిష్ చర్చి దీనంగా గంటలు కొడుతోంది. మౌనంగా మోగుతోంది.

ఆ కిచకిచలు బృందగానంగా మారాయి. మరణ మృదంగాల్లా మోగాయి. ఆకాశం ఎర్రగా రంగులు చల్లింది. చెట్ల మీంచి ఎండిన ఆకులు ఒక్కొక్కటే కోతుల మీదకి రాలిపడుతున్నాయి.

ఈ సంఘటన జరిగిన కొన్నాళ్ళ తర్వాత గోదారి భయంకరంగా విజృంభించింది. కట్టలు తెంచుకొని బరాజ్ కాలనీ అంతా ముంచేసింది. తెల్లోళ్ళు కట్టిన ఇళ్ళ మీద రెండు రోజులపాటు వర్షంలో నిలబడి ప్రాణాలతో బయటపడ్డారు వందలమంది జనం. కాటన్ బొమ్మ కొట్టుకుపోయింది. మళ్ళీ ఎవరికీ కనిపించలేదు. ఎంత అందమైన పాలరాతి బొమ్మ అది. ఆ తర్వాత మరో బొమ్మని పెట్టారక్కడ. కాటన్ ముని మనవడు ఒకాయన వచ్చి చూసి మురిసిపోయాడు దాన్ని కొత్త బొమ్మ దగ్గర పూలు, ఫలాలు పెట్టి పూజలు చేస్తారు యాత్రికులు. కోతులు ఆ పళ్ళని కళ్ళకద్దుకుని తింటూ వుంటాయి.

*

## రచయితలకు నవ్య ఆహ్వానం



ఆంధ్రజ్యోతి సంస్థ నుంచి వెలువడే నవ్య వీక్లీ అన్ని రకాల పాఠకులు అభిమానించి ఇష్టపడేలా రూపురేఖలను తీర్చి దిద్దడానికి అందరి సలహా సహకారాలను కోరుతున్నాం.

- మారిన సామాజిక నేపథ్యంలో మారుతున్న మానవ నైజాలను గమనించి, కాలానికి అనుగుణమైన కథాంశాలతో సీరియల్స్ని రచించి పంపండి.
- అనేక కారణాల వల్ల సంసార జీవితంలో ఉండే సున్నితమైన హాస్యం, ఆరోగ్యకరమైన శృంగారం కొరవడిందని కొందరి ఆరోపణ. ఇందులో కొంత నిజం లేక పోలేదు. ఈ కొరతను తీర్చడానికి నవ్య వీక్లీకి సహకరించండి.
- జీవితంలో తారసపడే చిన్నచిన్న సంఘటనలు, రకరకాల మనుషులు, వారి మనస్తత్వాలు చక్కని ధోరణితో చెబితే పాఠకుల ఆదరణను పొందుతాయి.అలాంటి మెరుపులను నవ్యకు అందించండి.
- ఇటీవల కాలంలో కార్టూన్లు కనుమరుగు అవుతున్నాయి. గీతలు బావుంటే రాతలు, రాతలు బావుంటే గీతలు బాగుండడం లేదని కొందరి విమర్శ. విమర్శకు జవాబుగా గీతలకు రాతలకు చక్కని 'పొత్తు' ఉండేలా కార్టూన్లు పంపితే వాటికి నవ్యలో సముచిత స్థానం కల్పిస్తాం.

తిరుగు పోస్టేజి జతపరిస్తే గాని ప్రచురణకు సాధ్యం కాని రచనలను తిప్పి పంపలేము. మీ శైలితో బాటు దస్తూరి కూడా బావుంటే మరీ మంచిది. ప్రచురణల విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం ఉండదు.

రచనలు పంపవలసిన చిరునామా:

**నవ్య వీక్లీ,**
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్,
రోడ్ నెం.8, బంజారా హిల్స్, హైదరాబాద్ – 500 034.